విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గోవాడ సుగర్స్‌లో బయటపడ్డ మరో అవినీతి

- పంచదార సొమ్ము నొక్కేసారు ... ???

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ సుగర్స్)లో తాజాగా మరో అవినీతి బయటపడింది. గోవాడ సుగర్స్‌లో రైతులకు అందజేస్తున్న పంచదార అమ్మకాల్లో బొబ్బాది. జగదీష్ అనే ఓ చిరు ఉద్యోగి సుమారు 9 లక్షల రూపాయిలకు పైగా దర్జాగా నొక్కేసాడు. ఫ్యాక్టరీలో సభ్య రైతులకు వారి వారి చెరకు సప్లై బట్టి టన్నుకు అరకేజి చొప్పున లెక్కించి, కేజి పంచదారకు రూ.33 చొప్పున అందజేస్తుంటారు. బహిరంగ మార్కెట్లో కేజి 40లు ఉండడంతో, ఫ్యాక్టరీలో నేరుగా జరిపే అమ్మకాలు, రైతులకు సరఫరా చేసే పంచదారకు డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో ముందుగా తీసుకున్న పంచదార అమ్మగా వచ్చిన సొమ్మును ఫ్యాక్టరీ అకౌంట్‌కు జమ చేస్తేనే మరోసారి స్టాకు విడుదల చేస్తారు. దీనిపై యాజమాన్యం, ఉన్నతోద్యోగులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అధికారుల పర్యవేక్షణ, నిఘా లోపించడంతో ఫ్యాక్టరీలో పలు అవకతవకలతోపాటు బొబ్బాది జగదీష్ అనే ఓ సాధారణ చిరు ఉద్యోగి పంచదార సొమ్మును పక్కదారి పట్టించాడు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటి వరకు జగదీష్ అనే ఉద్యోగి సుమారు రూ.9 లక్షల 40 వేలకు పైగా నొక్కేసాడు. దీనిపై చెరకు రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగులు ప్రమేయంతోనే ఓ సాధారణ ఉద్యోగులు సైతం భారీ అవినీతికి పాల్పడు తున్నారని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఫ్యాక్టరీలో ఓవరాలింగు పనుల్లోను, యంత్ర పరికరాలు కొనుగోళ్లలోను యాజమాన్యం భారీ అవినీతికి పాల్పడిన విషయం మహాజన సభ సాక్షిగా తేట తెల్లమైందని, కర్మాగారంలో జరిగిన, జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి సి.బి.సి.ఐ.డి. విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకట రమణ (కాసుబాబు), రైతు సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

ఎండి, వి.సన్యాశినాయుడు వివరణ

రైతులకు ఇచ్చెడి పంచదార అమ్మకాల్లో జరిగిన అవినీతి తమ దృష్టికి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడ్డ ఉద్యోగి నుండి ఇప్పటికే కొంత మేర సొమ్ము రికవరీ చేసామని, మిగిలిన సొమ్ము రికవరీ చేసి చర్యలు చేపడుతామన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

సోమలింగపాలెంలో ఎడ్లబండ్ల పోటీలు

విశాలాంధ్ర - యలమంచిలి: రాజరాజేశ్వరి మాత పండగ సందర్భంగా సోమవారం యలమంచిలి మున్సిపాలిటీ సోమలింగపాలెంలో ఎడ్ల పోటీలను వైసీపీ సీనియర్ నాయకులు కర్రి శివ, మాజీ కౌన్సిలర్ యల్లపు గోపిలు ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 9 ఎడ్ల జతలు పాల్గొనగా వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ ఆసక్తికరమైన పోటీలను తిలకించడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించకపోవడంతో ఎడ్లు జనాల మీదకి దూసుకువెళ్లినప్పటికి ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పండుగ మూడు రోజులు కూడా పోలీసులు ఎంత నిలువరించిన్నప్పటికి యలమంచిలి పరిసర గ్రామాలలో కోడి పందాలు, గుఋవు పందాలు, కోడి పందాల పోటీలు విచ్చలవిడిగానే నిర్వహించారు.

విశాఖ డెయిరీ ఛైర్మన్ తులసీరావుకు నివాళులు

విశాలాంధ్ర- యలమంచిలి రూరల్: హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఇటీవలే మృతి చెందిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు చిత్ర పటానికి విశాఖ జిల్లా టైలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అతికినశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో యలమంచిలి అసోసియేషన్ సభ్యులంతా నివాళులర్పించారు. తులసీరావు కుమారుడు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆడారి ఆనంద్ కుమార్‌ని, యలమంచిలి మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమా కుమారిలను కలిసి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఆడారి శ్రీధర్, టైలర్స్ అసోసియేషన్ సభ్యులు, యలమంచిలి మండల టైలర్స్ అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ, పిల్లా శివ, కె. భద్రరావు, వేగి విజయ, రైవాడ శంకరరావు, దువ్వట్ల శేషు, వద్దిపర్తి సత్తిబాబు తదితరులు ఉన్నారు.

పేదలకు వస్త్రదానం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పీబీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కీర్తిశేషులు పులి అచియమ్మ భూలోక రెడ్డి జ్ఞాపకార్థం పేదలకు వస్త్రదానం చేశారు. శ్రీ పోలమ్మ తల్లి పూజారులు పులి పెరుమాళ్, చుక్క శ్రీరామ రెడ్డి, పులి శ్రీరామ రెడ్డిల చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ పేదలకు సాయం చేయాలనే సంకల్పంతో ఈ ట్రస్టు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, పులి చిన పెంటయ్య రెడ్డి, పులి అప్పారావు, అప్పల రెడ్డి, పెంటయ్య రెడ్డి, పులి రాము, చుక్క కుమారి, రవనమ్మ, శంకరమ్మ, యశోద, రెడ్డి దోమ్మేటి పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా దళాయి శివ

విశాలాంధ్ర - ఆనందపురం: మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ, కల్లివానిపాలెం కాలనీకి చెందిన దళాయి శివ ప్రసాద్ ఎల్లారావు ఎన్నికయ్యారు. దళాయి శివ ఓఎస్‌జి ఫౌండేషన్ ఏర్పాటు చేసి తల సేమియా పిల్లలకు, గర్భిణీలకు, ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సమయాలలో రక్తాన్ని అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. ఈ క్రమంలో ఈయన మానవ హక్కుల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

పైలా ప్రసాదరావు విరాళం

విశాలాంధ్ర -దేవరాపల్లి: మండలంలోని తిమిరాం గ్రామంలో సీయోను ప్రార్థనా మందిరం వారికి వాహనం సమకూర్చుకునేందుకు మాడుగుల నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు 25 వేల రూపాయలు విరాళంగా సోమవారం అందజేశారు. చర్చిలో జరిగిన కార్యక్రమంలో పైలా సేవలను కొనియాడుతూ సంఘ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు చింతల సాంబమూర్తి, రాయపురెడ్డి ఈశ్వరరావు, రెడ్డి నాయుడు, ఎలిసెట్టి జగ్గారావు, జి.నాయుడు, బోకం శ్రీరామ్మూర్తి, దేవరాపల్లి పైలా యువసేన అధ్యక్షుడు గ్రరెడ్డి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించం

విశాలాంధ్ర - మాకవరపాలెం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో జరిగే తీర్థ మహోత్సవాల్లో కోడిపందాలు, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని మాకవరపాలెం ఎస్సై రామ కృష్ణారావు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మాటాడుతూ తీర్థాల సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకా ట, జూదాలు వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్ర గాయాలయ్యారు. పైడం పేట గ్రామానికి చెందిన కర్ణాటక సాయి, పొట్నూరు లక్ష్మణలు ఈనెల 10వ తేదీన సీమనాపల్లి గ్రామంలో జరిగిన ప్రమాదంలో సాయి మృతి చెందగా లక్ష్మణ తీవ్ర గాయాల పాలయ్యాడు. బాధిత రెండు కుటుంబాలకు గ్రామస్తులు ఏకమై 1,41,500 రూపాయలు సేకరించి సర్పంచ్ రాఘవ నాయుడు, ఉపసర్పంచ్ రామునాయుడుల చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, కిలపర్తి గణేష్ కుమార్, సిరికి రామనాయుడు, తెలుగు యువత నాయకులు రొంగలి ముత్యాల నాయుడు, బొద్ద మహాలక్ష్మి నాయుడు, బేరా అప్పారావు, కిలాన శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

రహదారులు ఇలా... రవాణా ఎలా...

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రతిపక్షాలు విజయం సాధించిన పలు పంచాయతీలలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని అంజలి శనివారం, గొంది పాకల పంచాయతీల సర్పంచ్‌లు రాజుబాబు (సిపిఐ), సాగిన వరలక్ష్మి (టిడిపి) ఎర్ర బొమ్మల, తమ్మంగుల ఎంపీటీసీలు సెగ్గే సత్తిబాబు (సిపిఐ), కిల్లో అప్పారావు (టిడిపి)లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో చరిత్ర కలిగిన అంజలి శనివారం, ఎర్రబొమ్మల పంచాయతీలతోపాటు కొమ్మంగి, తమ్మంగుల పంచాయతీలలో రహదారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. గతంలో ఎర్ర బొమ్మల పంచాయితీ కొండ వంచుల గ్రామం వరకు, అదే క్రమంలో కొమ్మంగి పంచాయతీ కేంద్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరిగేవన్నారు. రహదారులు అధ్వాన్నంగా మారడంతో నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అంజలి శనివారం, గొంది పాకల పంచాయతీలలో సర్పంచ్‌లు సిపిఐ, తెదేపాలు, అదే క్రమంలో ఎర్రబొమ్మల, తమ్మంగుల ఎంపీటీసీలను సిపిఐ, తెదేపాలు కైవసం చేసుకోవడంతో వైసీపీ ప్రభుత్వం ఆ పంచాయతీలలో రహదారుల నిర్మాణ పనులను విస్మరించిందని వారు ఆరోపించారు. గత ప్రభుత్వాల హయాంలో పూర్తయిన రహదారులలో కాలక్రమంలో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు నిర్వహించిన ఈ ప్రభుత్వం మన్య ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి కృషి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కొనసాగించాలి: డీహెచ్‌పీఎస్

డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, నాయకులు సుబ్బ లక్ష్మి, బోడపాటి అప్పారావు, సత్తిబాబు, కన్నారావు, జిఎస్ రాజు, కృష్ణ రాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొరుప్రోలు గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే ఎస్సీ వెల్ఫేర్ లెజిస్లేటర్స్ కమిటీ ఛైర్మన్ గొల్ల బాబూరావుకు వినతిపత్రం అందజేశారు. దళిత, గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం 2013 సంవత్సరంలో తీసుకు వచ్చిన ఈ చట్టం 2023తో ముగుస్తుందని మరల ఇది కొనసాగే విధంగా సిఎం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ చట్టంకు సంబంధించి 2014-15 నుంచి ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధులపై ఆడిట్ చేయాలని కోరారు. జిల్లాలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ గాని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలుకు ఛైర్మన్ గా ఏర్పాటు చేసిన దళిత సంఘాలు, ఎన్జీవోలు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఎస్ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ్‌రావు,

డాక్టరేట్‌లు పొందిన చెట్టి ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావులకు సన్మానం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల దారెల పంచాయతీ కేంద్రం దారెల గ్రామానికి చెందిన చెట్టి ప్రవీణ్ కుమార్, చెట్టి శ్రీనివాసరావులు డాక్టరేట్ పొందిన సందర్భంగా దారెల పంచాయతీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఎంపీటీసీ మల్లికార్జున్, గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీలో చెట్టి శ్రీనివాసరావు పి వి టి జి స్థితిగతులను అధ్యయనం చేసినందుకు, చెట్టి ప్రవీణ్ కుమార్ వ్యవసాయ పరిస్థితులపై అధ్యయనం చేసి విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా సన్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయుడు పాంగి వైకుంఠం, గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు అడికటియ రామకృష్ణ, రెంప లక్ష్మణరావు, నీలకంఠం, పాంగి దేవేంద్రుడు, చెట్టి భాస్కరరావు, గడుతుల ఈశ్వరరావు, చెట్టి వైకుంఠం, వెంకటరమణ, అడికటియ భాస్కరరావు, ఈశ్వరరావు, మనోజ్ సిద్ధార్థ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి స్థానిక 61వ వార్డు మల్కాపురం సీపీఐ గ్రామ మండలిలో సోమవారం ఏఐటీయూసీ నాయకులు ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక ప్రాంత ఏఐ టీయూసీ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ పాల్గొని మాట్లాడారు. కార్మిక సంఘాలకు ఏఐటీయూసీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడాల రాంబాబు, గండి అప్పారావు, హెచ్‌ఎస్‌ఎల్ ఏఐటీయూసీ యూనియన్ నాయకులు హరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నయనానందకరంగా గజేంద్ర మోక్షం ఉత్సవం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఉద్యానవనంలో గజేంద్ర మోక్షం ఉత్సవం ఘనంగా జరిగింది. కనుమ పండగను పురస్కరించుకుని స్వామి మకరవేట ఉత్సవం కొండదిగువ పూల తోటలో సాయంత్రం ఈ ఉత్సవాన్ని విశేషంగా దేవ స్థానం వైదిక, అధికార వర్గాలు నిర్వహించారు. వరద రాజ స్వామి అలంకారంలో అప్పన్న భక్తులకు దర్శన మిచ్చారు. పూలతోట నుంచి స్వామిని మార్కెట్ కూడలిలో ఉన్న పుష్కరిణి సత్రంలోకి తీసుకొచ్చి విశేష ఆరాధనలు జరిపి గజవాహనంపై తిరువీధి మహోత్సవం జరిగింది. తిరువీధి అనంతరం స్వామిని తిరిగి కొండపైకి చేరుకున్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - పద్మనాభం: సంక్రాంతి ప్రో కబడ్డీ పోటీలను పద్మనాభ మండలం పాండురంగ పంచాయతీలో గత మూడు రోజుల నుంచి స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు ప్రైజ్ మనీ కూడా ఇచ్చారు. మొదటి బహుమతి భీమిలి కబడ్డీ జట్టు ఎస్‌కేఎస్‌టి 10000 రూపాయలు బహుమతి, రెండవ బహుమతి విడదాసరిపేట 7500 రూపాయలు, మూడవ బహుమతి గుడివాడ 5000 రూపాయలు, నాలుగో బహుమతి వలంద పేట 2500 రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాండ్రంగి పిఎసిఎస్ ఛైర్మన్ అమజూరి అప్పారావు, ఇన్చార్జి ఎంపిటిసి పిన్నింటి రమణ, ఎక్స్ సర్పంచ్ పల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో వాహనాలు దగ్ధం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో వివిధ నేరాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలన్నీ ఆదివారం ఒక్కసారిగా దగ్ధమయ్యాయి. అనేక నేరాల్లో, రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో భద్రపరిచారు. ఈ వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. ఆకతాయిలు వాహనాలకు నిప్పు పెట్టి దగ్ధం చేశారా ? సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాలు నుంచి మంటలు అంటుకున్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటంలో 27 ద్విచక్ర వాహనాలు, నాలుగు కార్లు, ఒక ఆటో దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. కాలి బూడిద అయిన వాహనాల విలువ కోటి రూపాయల పైగా ఉంటుందని అంచనా వేశారు. ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల విశాఖ నగరానికి ట్రైన్ రన్ కొచ్చిన వందే భారత్ రైళ్ల అద్దాలు పగలగొట్టిన నిందితులు ముగ్గురు కూడా కంచరపాలెం స్టేషన్ పరిధిలో వారే కావడంతో, మళ్లీ ఇప్పుడు వాహనాల దగ్ధం సంఘటన కూడా కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లోనే జరగడం విశేషం.

దళితులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్

విశాలాంధ్ర - పాయకరావుపేట: నియోజక వర్గంలోని నక్కపల్లి మండలం, ఉద్దండపురం గ్రామంలో ఈనెల 3వ తేదీన దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే గొల్ల బాబూ రావును కలిసి దళితులపై దాడి జరిగిన విషయాన్ని చర్చించారు. విచారణ నిర్వహించి కేసు నమోదు చేసిన పోలీసులు నేటికి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయలేదని తెలిపారు. ఎస్సీ కమీషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ వచ్చి విచారణ నిర్వ హించారని తెలిపారు. బాధితులను పరామర్శించేందుకు ప్రభు త్వం తరుపున గ్రామంలో ఎవరూ పర్య టించక పోవడం విచారకరమన్నారు. బాధితులు గ్రామంలో ఉండేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎంఎస్ అధ్యక్షులు బి.కళ్యాణరావు, డీహెచ్‌పీఎస్ ఉపాధ్యక్షుడు బోడపాటి అప్పారావు, విశాఖపట్నం అధ్యక్షులు ఎస్.రాజులు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి, కన్నారావు, కృష్ణ, జీఎస్‌రావు, బి.రాము, అంజి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత నాతవరం టీం

విశాలాంధ్ర - నాతవరం: సంక్రాంతి పండుగ సందర్భంగా నాతవరం కేఎస్‌ఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో నాతవరం టీమ్ విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 25 టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో నాతవరం, శృంగ వరం మధ్య జరిగిన మ్యాచ్‌లో నాతవరం ఫైనల్‌లో ఘన విజయం సాధించింది. రన్నర్ శృంగవరం టీమ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. విజేతలకు ఉప సర్పంచ్ కరక అప్పలరాజు తదితరులు బహుమతులు అందజేశారు.

ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : 2401, జెన్. తిమ్మయ్య రోడ్ (కంటోన్మెంట్), పూణె - 411001
కన్జుమర్ ఫైనాన్స్ డివిజన్ : కొత్త నెం.34, జి.ఎన్. చెట్టి రోడ్, టి. నగర్, చెన్నై - 600017
రాష్ట్ర కార్యాలయం : ఇండస్‌ఇండస్ బ్యాంక్ లిమిటెడ్, CFD డివిజన్, 202 & 203, 2వ అంతస్తు, మినర్వా హౌస్, 94, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003

డిమాండ్ నోటీసు ప్రచురణ
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ హామీదారులు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి క్రింద తెలిపిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మరియు బ్యాంక్ ద్వారా వారి సదుపాయముల ఖాతాలను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. ఇందుకు సంబంధించి SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపినను అవి బట్వాడా కాకుండా తిరిగివచ్చినందున వాటిని బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
నోటీసుకు ప్రత్యామ్నాయంగా తదుపరి చర్యలు చేపట్టినారు. కావున పైన తెలిపిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు లేదా/ వారి హామీదారు (ఏదైతే వర్తించునో)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టెదరు కావున బ్యాంక్ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తులను లీజు లేదా అమ్మకము ద్వారా బదిలీ చేయుటకు నిషేధిస్తూ సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (13) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

క్ర. సం.	రుణఖాతా నెంబర్, రుణమొత్తం రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/ డిమాండ్ నోటీస్ తేది/ రావల్సిన బకాయి మొత్తం	ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
1.	రుణ ఖాతా నెం. ATT05158M విడుదల చేసిన రుణ మొత్తం : రూ.24,90,000/- డిమాండ్ నోటీసు తేది : 14.10.2022 రావల్సిన బకాయి మొత్తం : 12.10.2022 నాటికి రూ.26,18,548.73 తదుపరి వడ్డీ అదనము. రుణగ్రహీత : శ్రీమతి గిన్ని నూకేశ్వరి గిన్ని భర్త శంకర రావు సహ- రుణగ్రహీత : శ్రీ వద్దాది రాజయ్య తండ్రి వద్దాది సూర్యారావు అందరి నివాసం : డి.నెం.12-13-63/2, గవరపాలెం, నిదానందొడ్డి, జగన్నాథ థియేటర్ దగ్గర, అనకాపల్లి - 531002	విశాఖపట్నం- 531001, అనకాపల్లి మండలం, అనకాపల్లి టౌన్, నూకాలమ్మ కోవెల వీధి, ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం.1087003549, ప్లాట్ నెం.3లోని డోర్ నెం.16-4-75 టిఎస్ నెం.548 భాగములోని భూమి మరియు భవనము యావదాస్తి, విస్తీర్ణం : 115 చ.గ.లు లేదా 96.15 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : చదరము అప్పల నాయుడు గృహము, దక్షిణం : కొణతల సింహాచలం గృహము, పడమర : దాడి వరహాల వెంకట సత్య జయ నాగమణి గృహము, ఉత్తరం : 5' కామన్ ప్యాసేజ్, అనంతరం పెంటకోట మహాలక్ష్మి మరియు ఇతరులు. అంతేకాక సదరు సైట్‌లో ఫర్నిచర్, ఫిక్చర్లు మరియు అనుబంధములతో నిర్మించిన భవనము.

తేది : 17.01.2023
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరపున (అధీకృత అధికారి)

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

తిరుగు ప్రయాణానికి తిప్పలే..

దడ పుట్టిస్తున్న టికెట్ ధరలు
ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలస బయలుదేరిన కూలీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: తెలుగు రాష్ట్రాల ప్రజలకు అత్యంత ప్రధానమైన పండుగల్లో సంక్రాంతి ఒకటి కావడంతో అనేక ప్రయాణపు కష్టాలు పడి సొంతూర్లకు తిరిగి వచ్చిన వారంతా తిరిగి వలస జీవనం కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు బయలుదేరడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా పండక్కి తమ స్వగ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో గడుపుతారు. దీంతో రైళ్లు, బస్సులకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. కొంతమంది మూడు నెలల ముందే రైలు ప్రయాణానికి రిజర్వేషన్ చేయించుకుంటారు. రిజర్వేషన్ దొరకని వారు, ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోనివారు ప్రైవేటు ట్రావెల్స్‌పై ఆధారపడుతుంటారు. అందుకే ఏటా సంక్రాంతి సీజన్‌లో ప్రైవేటు ట్రావెల్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆసరాగా తీసుకుని నిర్వాహకులు టిక్కెట్ ధరను భారీగా పెంచడంతో ప్రయాణికులకు దడ మొదలైంది. దూరప్రాంతాల్లో వుంటున్న వారిలో చాలామంది కొవిడ్ కారణంగా గత రెండేళ్లు సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లలేకపోయారు. ప్రస్తుతం కరోనా తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనడంతో ఈ ఏడాది పండక్కి తమ గ్రామాలకు ఎలాగోలా చేరుకున్నారు. అయితే పండగ ముగించుకుని తిరుగు ప్రయాణం సోమవారం నుంచే మొదలు కావడంతో బస్సులు, రైళ్లు అన్నీ కిటకటలాడుతున్నాయి. ఈ సంక్రాంతికి హైదరాబాద్, తిరుపతి, చెన్నై, బెంగళూరు, విజయవాడ నుంచి విశాఖనగరానికి వచ్చే వారితోపాటు నగరం నుంచి విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లేవారు ఎక్కువగా ఉంటారు. దీన్ని ముందుగానే గుర్తించిన ట్రావెల్స్ ఆపరేటర్లు పండక్కి ముందు, తరువాత హైదరాబాద్, విజయవాడ నుంచి విశాఖకు, విశాఖ నుంచి విజయవాడ, హైదరాబాద్‌లకు వెళ్లే బస్సుల్లో టిక్కెట్ చార్జీలను భారీగా పెంచేశారు.

సాధారణ రోజుల్లో విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్లేందుకు ఏసీ స్లీపర్ రూ.800, నాన్ ఏసీ స్లీపర్ రూ.700, ఏసీ చైర్ రూ.553 ఉండగా, 16,17 తేదీల్లో ఏసీ స్లీపర్ రూ.1,390 నుంచి రూ.1,600 చేశారు. హైదరాబాద్ వెళ్లేందుకు ప్రస్తుతం విశాఖ నుంచి ఏసీ స్లీపర్ రూ.1,200 నుంచి రూ.1,700, నాన్ ఏసీ రూ.1,060-1,500 ఉండగా, వీటి ధరలను 16, 17 తేదీల్లో ఏసీ స్లీపర్ రూ.3,200 నుంచి రూ.3,800కి పెంచేశారు. నాన్ ఏసీ స్లీపర్ రూ.2,300-రూ.2,800కి చేశారు. తిరుగు ప్రయాణాలు ఎక్కువగా ఉండడంతో, 16, 17 తేదీల్లో ఏసీ స్లీపర్ టిక్కెట్ రూ.1,400-1,750 మధ్య, నాన్ ఏసీ స్లీపర్ రూ.1,260, నాన్‌ఏసీ చైర్‌ను రూ.970కి పెంచడం చూస్తుంటే ప్రైవేట్ ట్రావెల్స్ దందా బయటపడుతుంది.

సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ 500 సర్వీసులు

సుదూర ప్రాంతాల నుంచి విశాఖ చేరుకున్న ప్రయాణికులకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న మారుమూల గ్రామాలకు రాకపోకల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందినవారు సాలూరు, పార్వతీ పు రం, పాలకొండ, రాజాం, ఇచ్చాపురం, పలాస, శ్రీకా కుళం ప్రాంతాల నుంచి సంక్రాంతి పండుగ ముగిం చుకొని ఇక తమ వలస జీవనం కోసం మళ్లీ విశాఖ, విజయవాడ, తిరుపతి, నెల్లూరు, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు ప్రయాణమయ్యారు.

సీపీఐ సీనియర్ నాయకుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర - చింతూరు: సీపీఐ సీనియర్ నాయకుడు, రైతు సంఘం అధ్యక్షుడు లంబు శ్రీను తండ్రి వెంకటేశ్వరరావు (97) కూనవరంలో ఆయన స్వగృహంలో మృతి చెందారు. వెంకటేశ్వర రావు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, ఆయన మృతి బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ పట్ల నియమ నిబద్ధతతో మెలిగేవారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మడద రామచంద్రరావు, జింజిరాల రాఘవులు, పెద్దారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కవ్వగుంటలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - రావికమతం: కవ్వగుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్య కుమారహేలు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంబరాన్ని అంటాయి. 23 మంది పాల్గొనగా వారికి ప్రథమ, ద్వితీయ ,తృతీయ, బహుమతులు అందజేయగా మిగిలిన 20 మందికి కూడా ప్రోత్సాహక బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజన్న యూత్ సభ్యులు ఆర్థిక సహాయ సహకారంతో వారి సారధ్యంలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. కనుమ రోజున గ్రామ ప్రజలందరూ ఏడాది పొడవునా రైతులు పశువులతో కష్టపడి పశువుల మీద వచ్చిన ఆదాయంతో జీవించే రైతులందరూ పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి రామాలయం ముందు గ్రామస్తులందరూ హరి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, రాజన్న యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీకి విశేష స్పందన

విశాలాంధ్ర - నాతవరం: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని నాతవరం మండలం మర్రిపాలెం గ్రామ రెల్లివీధిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీకి విశేష ఆదరణ లభించింది. గ్రామ సర్పంచ్ మంకు సాంబమూర్తి, వైసీపీ మండల మహిళ అధ్యక్షురాలు కామిరెడ్డి లక్ష్మి చేతుల మీదగా మొదటి బహుమతిగా రూ.1,116 తో పాటు హాట్ బాక్స్, రెండవ బహుమతిగా రూ.516 డిన్నర్ సెట్‌ను, అలాగే ఈ పోటీలో పాల్గొన్న 25మంది యువతులకు కన్సోలేషన్ బహుమతిగా హాట్ బాక్సులను రెల్లి యూత్ సభ్యులు, పెద్దలు ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో బంగారు నాగేశ్వరరావు, గవిరెడ్డి త్రినాథ్, ముత్యాల శివ, బంగారు కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు, యువతి యువకులు పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లమ్మ తీర్థం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని సిరిజాం గ్రామంలో సోమవారం పైడితల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్లబండ్ల పరుగుపందెం విజేతలకు టీడీపీ మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు 8వేల రూపాయలు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాడ దాలినాయుడు, గండి ముసలినాయుడు, స్వామినాయుడు, కన్నూరి లక్ష్మీనాయుడు, కామిరెడ్డి ఎరుగనాయుడు, దొగ్గా బలరాం తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆర్కే బీచ్‌లో కాళీమాత టెంపుల్ ఎదురుగా సోమవారం సాయంత్రం ఉదయం 11 గంటలకు మునిగి చనిపోయిన గుర్తు తెలియని మహిళ మృతదేహం ఒడ్డుకు కొట్టుకువచ్చింది. మహిళా వయస్సు సుమారు 65 ఎత్తు 5 అడుగులు వుంటుంది. ముదురు ఎరుపు రంగు చీర మరియు నలుపు రంగు జాకెట్ ధరించి వున్నారు. మహిళ వివరాలు తెలిసిన యెడల మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : సంక్రాంతి పండగ నేపథ్యంలో టిఎన్టియుసి నేత అనిశెట్టి చిరంజీవి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండలంలోని మర్రివాడ పంచాయతీ మారుమూల లూసం గ్రామంలో తెదేపా యువనేత చిరంజీవి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, తెదేపా నేత బిరుగులయ్య, గ్రామ పెద్దలు అనిశెట్టి నాగేశ్వరరావు పొత్తూరు పెద్దబ్బాయి రాజారావు మల్లేశ్వరరావు వినోద్ సరస్వతి లక్ష్మీ బాలమ్మ తదితరుల చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కోవిడ్ కొయ్యూరు టీం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న కోవిడ్ రోగులు వారి బంధువులకు భోజన ఏర్పాట్లతో పాటు పలు గ్రామాల్లోని నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లుగా తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లుగా చిరంజీవి తెలిపారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - చింతపల్లి :- సంక్రాంతి సంబరాలు మన్యంలో అంబరాన్నంటాయి. ప్రతి ఏటా ఏడాది మొదట్లో రైతులు పండించిన పంటలు ఇళ్లకు చేరడంతో ప్రతి ఇంటా జరుపుకునే భోగభాగ్యాల భోగి, సకల శుభాల సంక్రాంతి, కోలాహలంగా జరుపుకునే కనుమ పర్వదినాలను మన్యంలో గడచిన మూడు రోజులుగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకపక్క తగ్గుతున్న ఉష్ణోగ్రతలు వీస్తున్న శీతల గాలులతో చలి కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న మన్యవాసులు భోగి పర్వదినాన్ని భోగిమంటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. అదే క్రమంలో ప్రతి ఇంటా మంచి జరగాలనే సదుద్దేశంతో మకర సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు లోగిళ్ళలో రంగవల్లులు, పతంగుల పండుగగా ప్రతి ఒక్కరూ ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకున్నారు. మూడవ రోజైన కనుమ పర్వదినాన్ని మన్య ప్రాంతవాసులు కోడి పందాలతో కోలాహల వాతావరణంలో జరుపుకున్నారు.

ఘనంగా పెదిరెడ్డి శ్రీను జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, పలు సేవా సంఘం నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియంకేరి, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, చిరుకూరి పేర్రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, ఆది, పెదిరెడ్డి బాబూరావు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పట్టణానికి చెందిన గెద్దాడ వెంకట దుర్గాప్రసాద్ పేదలకు చీరలు, లుంగీలు, టవల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్వర్ణలత, చైతన్య, వినయ్‌కుమార్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లేడిపూడిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండలం టిడిపి అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గంటారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పిల్లలకు పలు రకాల పోటీలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తామరం పంచాయతీ టీడీపీ నాయకులు కోసూరు శ్రీనివాస్ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన సొంత నిధులతో పిల్లలకి మ్యూజిక్ చైర్, లెమెన్ స్పూన్, డెబిట్ ప్రోగ్రాం ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే ముగ్గుల పోటీలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతలు...
పంజా విసురుతున్న చలిపులి

విశాలాంధ్ర - చింతపల్లి: పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా మన్య ప్రాంతంలో చలి పులి పంజా విసురుతుంది. గడచిన వారం రోజులుగా సింగిల్ డిజిట్‌గా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో మన్య ప్రాంతం దట్టంగా పొగ మంచు కమ్ముకోవడంతోపాటు శీతల గాలుల తాకిడికి మన్యవాసులు దైనందిన కార్యక్రమాలు చేసుకునేందుకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రారంభ మయ్యే చేతుల గాలులు ఉదయం 9 గంటలు దాటే వరకు కొనసాగుతుండడంతో ఉన్ని దుస్తులు లేకుండా బయట తిరగలేని పరిస్థితులు నెలకొ న్నాయి. చిన్నారులు వృద్ధులు ఉదర శ్వాస కోస సంబంధ వ్యాధిగ్రస్తులు పెరిగిన చలి, వీస్తున్న శీతల గాలులకు తట్టుకోలేక గృహాలకే పరిమితం కావలసిన దుస్థితి దాపురించింది. ఇటువంటి సమయాలలో ఈ వాతావరణం కారణంగా దైనందిన కార్యక్రమాలు చేసుకునేందుకు సైతం స్థానికులకు సమస్యగా ఉంటే, వందలాదిగా తరలివచ్చే పర్యాటకులకు మాత్రం ఈ వాతావరణం పులకింతను కలిగిస్తుంది.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-యలమంచిలి: పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుదీపాలంకరణలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతీ ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా ఈ ఏడాది కూడా సోమవారం నాడు అమ్మవారి ఆలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 19వ తారీఖున అంగరంగ వైభవంగా జరిగే కనకమహాలక్ష్మీ అమ్మవారి తీర్థ మహోత్సవంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్టు కమిటీ సభ్యులు కొఠారు సాంబశివరావు, కొఠారు వెంకటేశ్వరరావు తదితరులు తెలియజేశారు.

అనుమానాస్పద స్థితిలో
గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - యలమంచిలి: ప్రజలంతా సంక్రాంతి సంబరాల్లో సంతోషంగా ఉన్న సమయంలో అనకాపల్లి జిల్లా యలమంచిలి గ్రామీణ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కట్టుపాలెం సమీపంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు ఒక వ్యక్తిని హతమార్చి, శరీర భాగాలను ముక్కలుగా నరికి కట్టుపాలెం చెరుకు కాటా సమీపంలో ఉన్న ఊసల మదుం వద్ద గల కాలువలో పడేశారు. మృతదేహం భాగాలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం పరవాడ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.గఫూర్, రూరల్ ఎస్సై కె.సన్నిబాబులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం సాయంత్రం క్లూస్, ఫారెన్సిక్ ,డాగ్ స్క్వాడ్ బృందాలు వచ్చి కొన్ని ఆధారాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ యలమంచిలి రెవెన్యూ పరిధిలో గల కట్టుపాలెం చెరుకుల కాటా సమీపంలో గల ఊసలమదుం వద్ద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి శరీర భాగాలైన తల, మొండం, కాళ్లు, చేతులు ముక్కలుగా పడి ఉన్నట్లు ఆ పక్కనే క్రికెట్ ఆడుకుంటున్న యువకులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసామన్నారు. ఎక్కడి నుంచైనా మృత దేహాన్ని తెచ్చి ఇక్కడ పడేసారా లేదా ఇక్కడి వాళ్లేనా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు.

గృహ నిర్మాణాలను
వేగవంతంగా పూర్తి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి: నిరుపేద గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ ఆధ్వర్యంలో ఆ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంను లబ్ధిదారులు అందిపుచ్చుకుని సకాలంలో నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలను త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం చేపట్టి గృహ నిర్మాణ శాఖ అధికారుల సలహాల ప్రకారం గృహ నిర్మాణం పూర్తి చేసుకుని సకాలంలో బిల్లులు పొంది గృహాలలో సుఖమయ జీవనం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే పూర్ణ చంద్రరావు, ఆ పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు, సచివాలయం సిబ్బంది, గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ పంచాయతీ పరిధిలోని కొత్త పోలవరం గ్రామంలో పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు నలపరాజు వెంకటరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా 500 దుప్పట్లు, 300 చీరలు, 200 లుంగీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా యస్.రాయవరం గ్రామంలో భారీ తీర్థం నిర్వహించారు. కనుమ సందర్భంగా సోమవారం పిట్లపాలెం, దార్లపూడి తదితర ప్రాంతాల్లో తీర్థాలు జరిగాయి.

పేకాట శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని కోడిపందాలు, పేకాట శిబిరాలపై యస్.రాయవరం పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై పొన్నాడ ప్రసాదరావు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా దార్లపూడి, కొరుప్రోలు, యస్.రాయవరం, వమ్మవరం, పెద ఉప్పలం తదితర ప్రాంతాల్లో దాడులు చేయగా 25 పైగా కోళ్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

61వ వార్డులో పరస

విశాలాంధ్ర - మల్కాపురం: స్థానిక 61వ వార్డు మల్కాపురం ప్రకాష్ నగర్ ప్రాంతంలో గల శ్రీ ఏడ అమ్మవారి పరస సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు 61వ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి సర్వసిద్ధి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.